విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
గురువారం 4 ఏప్రిల్ 2024 8పేజీలు

పెన్షన్‌ల పంపిణీపై వదంతులు నమ్మొద్దు

ఫిర్యాదుల కోసం 6300433367తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో పెన్షన్‌ల పంపిణీ పై వచ్చే వదంతులు, అపోహలను నమ్మి భయాందోళనలకు గురికావద్దవని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్యతో కలసి పెన్షన్ ల పంపిణీపై జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్ల పంపిణీ పై వచ్చే నిరాధారమైన వార్తలను, వదంతులను నమ్మి లబ్ధిదారులు భయాందోళనలకు గురికావద్దని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ నేప థ్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్‌ల

2

అవకాశం వస్తే
ఆంధ్రా బిడ్డగా పోటీ చేస్తా

- శ్రీవారి సేవలో సినీనటి జయప్రద

విశాలాంధ్ర - తిరుపతి : జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అవకాశం వస్తే ఆంధ్రప్రదేశ్ బిడ్డగా తప్పకుండా పోటీ చేస్తానని మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద పేర్కొన్నారు.తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఆమె మీడియాతో మాట్లాడారు.ప్రతి ఏడాది నా పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని అన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో ఉన్నట్లు తెలిపిన ఆమె ఆంధ్రప్రదేశ్ బిడ్డగా ఇక్కడ అవకాశం వస్తే కచ్చితంగా పోటీచేస్తాని తెలియజేశారు. మోదీ, నడ్డా నిర్ణయం మేరకు నడుచుకుంటానని అన్నారు. ఎవరైతే రాజధాని తీసుకు రాగలరో, ఎవరైతే యువకులకు ఉద్యోగం, మహిళలకు రక్షణ కల్పించే వారే అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. మూడవ సారి దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నాకు పవన్ కళ్యాణ్, బాలకృష్ణ అంటే చాలా ఇష్టమన్నారు. మోదీ, చంద్రబాబు అంటే చాలా గౌరవం ఉందన్నారు. పిలిస్తే స్టార్ క్యాంపెయినర్ గా ప్రచారం చేస్తానని స్పష్టంచేశారు.

ప్రజలు ఇచ్చిన అధికారంతో...

ప్రతి ఇంటికి మంచి చేశా

175కు 175 అసెంబ్లీ సీట్లు మన టార్గెట్...
పూతలపట్టు మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్

ప్రజలు ఇచ్చిన అధికారంతో గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఇంటికి మేలు చేశానని, 130 సార్లు బటన్ నొక్కి2.70 లక్షల కోట్లు నేరుగా పేదల ఖాతాలో జమ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాని దేనని వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారు. బుధవారం సాయంత్రం పూతలపట్టు లో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్నాయన్నారు.

వివరాలు మెయిన్‌లో

ఆ నే(మే)త
రూ.1,720 కోట్లా...?

---- ఇది నమ్మలేని నిజం ----

విశాలాంధ్ర-తిరుపతి : ఆయనొక సాధారణ వ్యక్తి. పక్క రాష్ట్రంలో కొరియర్ సర్వీస్ నడిపేవారు. ఆ తర్వాత కొంత మంది సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమాని. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి కూడా సన్నిహితుడు. జగన్మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే ఆయన పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా పనిచేశారు. ఆయన మరణం తర్వాత జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీ పెట్టారు. అప్పట్నుంచి ఆయన కూడా అదే పార్టీలో కొనసాగుతున్నారు. 2014 ఎన్నికల్లో ఆయన పోటీకి దిగారు. అప్పటికి ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

2

2లో

శ్రీకాళహస్తిలో
మరో మోసం
- టెంకాయ హోమంతో హాంఫట్

ఫించన్ కష్టాలు
- ఇద్దరు మృతి

వివరాలు మెయిన్‌లో

ఎన్నికల సామగ్రి పంపిణీ, నామినేషన్ల స్వీకరణకు
పకడ్బందీగా ఏర్పాట్లు

వివరాలు 4లో

రైతులకు శాపంగా
బాక్స్ టైప్ బ్రిడ్జిలు

ఆధునిక టెక్నాలజీ ఇదేనా - రాకపోకలు పూర్తిగా బంద్
- 100 గజాలు దాటలేక 6 కిలోమీటర్లలు చుట్టూ తిరగాలా?
- ఇక్కట్లు పడుతున్న ప్రజలు, రైతన్నలు
- పట్టించుకోని రైల్వేశాఖ అధికారులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : ఆధునిక టెక్నాలజితో అతి వేగంగా వెళ్లే రైలుకు రైల్వే గేట్లు వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం రైల్వే గేట్లు తొలగించి వాటి బదులుగా రైల్వే బాక్స్ టైప్

2లో

వదంతులు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి) పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ప్రతి నెలా 2,74,553 మంది లబ్ధిదారులకు రూ.80.39 కోట్లు పెన్షన్ల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఇందులో అధికంగా 1,46,496 మందికి వృద్ధాప్య పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. పెన్షన్ల పంపిణీకి గతంలో సచివాలయాల వారీగా వాలంటీర్ ద్వారా ఇంటింటికీ పెన్షన్ లు పంపిణీ చేయడం జరిగేదని, ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వాలంటీర్లను పెన్షన్ పంపిణీకి వినియోగించరాదనే నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామవార్డు సచివాలయాల వద్ద గ్రామవార్డు సచివాలయ సిబ్బందితో పెన్షన్ ల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్ దారులకు బ్యాంక్ అకౌంట్లు లేకపోవడం, బ్యాంక్ అకౌంటుకు ఆధార్ సీడ్ కాకపోవడం ద్వారా డిబిటి పద్ధతిలో పెన్షన్ చెల్లింపుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున సచివాలయాల ద్వారా పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సచివాలయాలకు రాగలిగిన వారికి బుధవారం మధ్యాహ్నం నుండి పెన్షన్ల పంపిణీ చేస్తామని, రాలేని వారికి మూడు రోజుల తరువాత ఇంటి వద్దకే వెళ్ళి సచివాలయ సిబ్బందితో పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ ఉ.9.00 నుండి రాత్రి 7. గంటల వరకు సచివాలయాలలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అధిక భాగం సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులలో నిగ్నమైన కారణంగా పెన్షన్ ల పంపిణీ దాదాపుగా ఒక వారం నుండి 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ఎండలు అధికంగా ఉన్న సందర్భంగా పెన్షన్ ల కోసం సచివాలయాలకు వచ్చే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏ ఎన్ ఎం లు ఓ ఆర్ ఎస్ పాకెట్ లు ను సచివాలయాలలో సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పెన్షన్ ల పంపిణీలో జాప్యం లేక ఇతర సమస్యల ఫిర్యాదు కొరకు 6300433367 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాలలో నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం తరఫున చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతున్నదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో డిఆర్డిఏ పిడి తులసి,డి ఎల్ డి ఓ రవికుమార్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రూ.1,720 కోట్లా...?

(మొదటి పేజీ తరువాయి) సొంత నియోజకవర్గంలో బంధు వులు, స్నేహితులు, పరిచయస్తుల వద్ద అప్పులు చేశారు. వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి. పక్క రాష్ట్రం నుంచి తిరుపతికి బస్సులో వచ్చి, అక్కడినుంచి తన నియోజక ఀవర్గానికి కారు లో వచ్చేవారు. తిరిగి వెళ్లే సమయంలో తిరుపతికి కారులో వెళ్లి... అక్కడ నుంచి బస్సులో పక్క రాష్ట్రానికి వెళ్లేవారు. 2014లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా పలువురు వద్ద అప్పులు చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి పక్క రాష్ట్రంలో వ్యాపారాలు చేశారు. 2019 ఎన్నికల్లో అతి కష్టం మీద తిరిగి టికెట్టు సంపాదించు కున్నారు. మళ్లీ అప్పులు చేయాల్సి వచ్చింది. అయితే అదే పార్టీకి చెందిన నెల్లూరు జిల్లా నాయకు డు ఆర్థిక సహకారం అందించారు. అంతేకా కుండా అప్పటి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత... ఒక్కఅవ కాశం అంటూ జగన్ ఇచ్చిన పిలుపు కారణంగా అత్యధిక మెజార్టీతో విజయం సాధిం చారు. ఇంతకాలం పడిన ఆర్థిక ఇబ్బందులన్నీ ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. వచ్చిన అవకాశాలు అన్నిటిని వినియోగిం చుకొని ఆర్థికంగా స్థిర పడ్డారు. భూకబ్జాలు, సెటిల్మెంట్లు, జగనన్న కాలనీలకు భూసేకరణ, పరిశ్రమల వారిని బెదిరించి వసూళ్లు చేయడం... అధికారుల బదిలీలకు రేటు నిర్ణయించడం... ఏ పని జరగాలన్న ముందు "ముట్ట" చెబితేనే పని కానివ్వడం చేసేవారు. చివరకు పోలీసులు కూడా సమర్పించుకుంటే తప్ప బదిలీపై నియోజకవర్గానికి రావడం కుదరని పరిస్థితి. ఆ విధంగా ఆ నేత సంపాదించింది అక్షరాల రూ.1,720 కోట్లు. ఇదేదో ఆషా మాషీ లెక్క కాదు. ప్రభుత్వ నిఘా వర్గాల రహస్య సమాచారం. 2024 ఎన్నికల్లో తిరిగి టికెట్ కోసం ప్రయత్నించగా పార్టీ పెద్దలు టికెట్టు నిరాకరించారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దల సలహా మేరకు నిఘా వర్గాలు ఆయన చిట్టాను ఆయన ముందే బయటపెట్టాయి. (దొరికిన 300 కిలోల నిధి కాకుండా) రూ.1,720 కోట్లుగా లెక్క తేల్చారు. ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేసింది కూడా వివరంగా చెప్పడంతో అవాక్కవడం ఆ మేత మేసిన నేత వంతయింది. ప్రజలారా... ఇది గమనించండి. ఈ నేత ఎలా సే(వ్)వ చేశారో...?

బాక్స్ టైప్ బ్రిడ్జిలు

(మొదటి పేజీ తరువాయి) బ్రిడ్జిలను అమలులోకి తీసుకుని వచ్చిన విషయం తెలిసిందే.అయితే ఆధునిక టెక్నాలజీ పేరే గాని ఎక్కడ కూడా అందులో ఉన్న నిబంధనలను పాటించిన దాఖలు లేవు. వాస్తవానికి బాక్స్ టైపు బ్రిడ్జిలను ఏర్పాటు చేశాక ఆ బ్రిడ్జి నుండి వర్షపు నీరు, ఊట నీరును తొలగించడానికి లోతైన సంపును ఏర్పాటు చేశారు. ఆ సంపు నుండి నీరును తొలగించడానికి విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసి నిరంతరం ఆ బ్రిడ్జిలో నీరు లేకుండా తొలగించాలి.పేరుకే విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేశారు. కానీ ఎక్కడ కూడా విద్యుత్ మోటర్లు పనిచేసిన దాఖలు లేవు. ఈ బాక్స్ టైప్ బ్రిడ్జిలోకి వర్షపు, ఊట నీరు చేరుకోవడంతో ఈ బ్రిడ్జిలో నుంచి రాకపోకలు లేక అటు ప్రజలు మరోవైపు రైతులు ఆ బాక్స్ టైపు బ్రిడ్జిని దాటలేక అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు పోతున్నారు.దొరవారిసత్రం మండల పరిధిలోని మినమలమూడి, నేతాజీ నగర్, పోలిరెడ్డి పాలెం, అక్కరపాక, దొరవారిసత్రం, నెలబల్లి తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బాక్స్ టైప్ బ్రిడ్జిలో వర్షపు నీరు, ఊటనీరు అధికంగా చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సుమారు మూడు నెలల ఈ వర్షపు నీరును తొలగించకపోవడంతో బ్రిడ్జిలకు దిగువైపుల ఉన్న గ్రామాలకు వెళ్ళుటకు దారి లేక పంట పొలాలకు వెళ్లడానికి దారి లేక స్థానిక ప్రజలు రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ బ్రిడ్జిలో ఉన్న నీరును తొలగించాలని పలుమార్లు రైల్వే అధికారులకు ఫిర్యాదులు చేసిన కూడా స్పందించకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధన ప్రకారం బ్రిడ్జిలో ఉన్న నీరు ఎప్పటికప్పుడు తొలగించాలి కానీ రైల్వే అధికారుల నిర్లక్ష్యం ఈ బాక్స్ టైప్ బ్రిడ్జిలు రైతులకు శాపంగా మారి నానా తిప్పలు పడుతున్నారు.100 గజాలు దాటలేక ఆరు కిలోమీటర్లు తిరగాల్సిందే ఒక్కొక్క బ్రిడ్జికి సుమారు 6 కిలోమీటర్లు పరిధిలో ఎక్కడ కూడా మరొక ప్రాంతానికి వెళ్ళుటకు దారి లేకపోవడంతో సుమారు 100 గజాల్లో ఉన్న నీరును దాటలేక ఆరు నుంచి పది కిలోమీటర్లు దూరం తిరిగి ఆయా ప్రాంతాలకు వెళుతున్నారు. అయితే ఈ విషయంపై సంబంధిత రైల్వే శాఖ అధికారులకు గ్రామస్తులు రైతులు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జిలో ఓ ప్రాణం బలి....గతంలో ఇదేవిధంగా మినిమం ముడి సమీపంలో ఏర్పాటు చేసిన బాక్స్ టైప్ బ్రిడ్జిలో వర్షపు నీరు అధికంగా ఉండడంతో ఓ వృద్ధుడు ఆ రైల్వే గేట్లను ఎక్కి దిగలేక ఆ బ్రిడ్జి లో ఉన్న నీటిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన విషయం తెలిసింది. అప్పట్లో చుట్టుపక్కల గ్రామాలు వారు పెద్ద ఎత్తున ధర్నాలు చేసిన విషయం తెలిసిందే .స్థానిక అధికారులు రైల్వే అధికారులు ఇంకపై ఇలాంటి పొరపాట్లు జరగవు ఎప్పటికప్పుడు వర్షపు నీటిని తొలగిస్తామని హామీ ఇచ్చి వెళ్లారు . కొంతకాలం వర్షపు నీరును జనరేటర్ ద్వారా తొలగించారు .మళ్లీ ఎక్కడ వేసిన గొంగిలి అక్కడే ఉన్నట్లు వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుకుంటున్నారు.

శ్రీకాళహస్తిలో మరో మోసం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎప్పటికప్పుడు కొత్తవి కనిపెడుతూ.... వివిధ రకాల భక్తులను మోసగిస్తున్న శ్రీకాళహస్తీశ్వర ఆలయ అర్చకులు మరో మోసానికి తెరతీశారు. ఇతర ప్రాంతాల భక్తులను మోసగించి టెంకాయ హెూమం పేరుతో సంపాదిస్తున్నారు. గాలిగోపురం వద్ద ఉన్న కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో టెంకాయ హెూమం చేస్తున్నారు. కొబ్బరికాయను హెూమంలో వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అయిపోతాయని స్థానిక అర్చకుడు నమ్మ బలుకుతున్నాడు. దీంతో భక్తులు కొబ్బరికాయలు కొని పూజ చేసి, అయ్యవారికి సమర్పించుకుని హెూమంలో వేస్తున్నారు. ఈ విషయం తెలిసినా ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదు. కార్తీకమాసం వెళ్లిపోయినా కల్తీ నేతి దీపాలను వెలిగించి మోసం చేస్తున్న అర్చకులు టెంకాయ మోసానికి పాల్పడుతు న్నారు. కొబ్బరికాయ హెూమం పేరుతో భక్తులను మోసగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో... లేదో వేచి చూడాలి.

సుగుటూరు గంగమ్మను దర్శించుకున్న రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని నగిరి ప్యాలెస్ వద్ద వెలిసి ఉండు సుగుటూరు గంగమ్మ జాతర గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతుండగా అమ్మవారిని బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ బుధవారం రోజున దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని పూజించుకొని దర్శించుకోవడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని రైతన్నలంతా వర్షాలు బాగ్ గురుసి రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని వర్షాలు బాగా కురిసి రైతన్నలు బాగుండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూర్ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన డిఆర్ఎం

విశాలాంధ్ర- చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని రైల్వే స్టేషన్ ను బుధవారం గుంతకల్ డివిజన్ డి ఆర్ యం వినీత్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పరిసరాలతో పాటు పార్సెల్ ఆఫీస్ ను పరిశీలించారు. స్థానిక ప్రయాణికు తో మాట్లాడి పలు అంశాలపై ఆరా తీశారు. రెండో ప్లాట్ ఫారం పనులు తనిఖీ చేశారు. కొంత ప్రయాణికులు రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సదుపాయం కల్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

23వ వార్డులో టిడిపి జోరుగా ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని 23వ వార్డు, పల్లివీధి నందు మొదటగా పోలేరమ్మ దేవస్థానంలో పూజలు చేసి, అనంతరం ఎన్నికల ప్రచారం కొనసాగించిన మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన, బిజెపి నాయకులుమాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో శ్రీశ్రీ పోలేరమ్మ దేవస్థాన కమిటీ మాజీ ఛైర్మన్ తాండవ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాల వైసీపీ నాయకులు తెదేపా కండువా కప్పుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తాండవ కళావతి, ధోని నాగరాజా చల్లా మల్లికార్జునరావు, ధనియాలు చంద్ర, కొనుగోటి విశ్వనాథం, మాధవ వెంకటేశ్వర్లు, మాజీ ఏం సి డైరెక్టర్ నరసింహులు ఇతర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి



విశాలాంధ్ర - చిత్తూరు: రామకుప్పం మండల పరిధిలోని రామాపురం కుప్పం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తమిళనాడుకు చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది తడ ఎస్సై పి నరసింహారావు సమాచారం మేరకు తిరువల్లూరు జిల్లా పుదు వల్లురు గ్రామానికి చెందిన వెంకటేష్ 47 తమిళనాడు ప్రాంతంలోని గుమ్మడిపూడి లో బేల్దారి పనిచేస్తున్నాడని రామాపురం పంచాయతీ వెంకటాద్రిపురంలో బంధు ఇంటికి వచ్చి తిరిగి వెళ్లేందుకు జాతీయ రహదారిని దాటుతుండగా అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో వెంకటేష్ అక్కడిక ఀక్కడే మృతి చెందాడని దీంతో స్థానికులు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న తడ పోలీ సులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం సూళ్లూరపేట ప్రభుత్వా సుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

తెదేపాతోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి అని పలమనేరు మండల బీసీ సెల్ అధ్యక్షులు గిరి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం బీసీ సెల్ ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీలకు సముచితస్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేసే తెలుగుదేశం పార్టీతో బీసీలందరూ కలసి నడవాలని, వచ్చే ఎన్నికలలో కూటమి అభ్యర్థి అయిన అమర్నాథరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు బీసీలందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు తీరని అన్యా యం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకోసం బీసీలందరు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు గాలి రామచంద్ర నాయుడు,స్వతంత్ర బాబు, వెంకటముని రెడ్డి,హరి, వాసు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభని విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణం తుమ్మూరు సమీపంలో, 16వ జాతీయ రహదారి పక్కన నేడు నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభని విజయవంతం చేద్దామని బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక శాసనస ఀభ్యులు కిలివేటి సంజీవయ్య తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తమ ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం ప్రచార సభ 8వ రోజు నాయుడుపేట చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజలం దరూ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారు అని సంజీవయ్య అన్నారు. లక్ష మంది పైగా పార్టీ కార్యకర్తలు ప్రచార సభలో పాల్గొనేలా ఏర్పాట్లను చేశామని ఆయన తెలిపారు. ప్రచార సభకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు సౌకర్యం, ప్రాథమిక చికిత్స కేంద్రం, మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు తమ ప్రియతమ నేతను ప్రత్యక్షంగా చూసేందుకు ఉరకలు వేసే ఉత్సాహంతో, నాయుడుపేటకు నేడు చేరుకుంటారని ఆయన తెలిపారు మేమంతా సిద్ధం ప్రచార సభకు వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. క్రమశిక్షణ కలిగిన తమ పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సంజీవయ్య పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రేపు డయల్ యువర్ ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఏప్రిల్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుపతి టీటీడీ పరిపాలన భవంలోని మీటింగ్ హాల్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

చల్లా బాబు రెడ్డికి అపూర్వ ఘన స్వాగతం

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం ఎన్నికల ప్రచారంలో భాగంగా చల్లా బాబు రెడ్డి సోమల లో పర్యటించారు. సోమల కు విచ్చేయు సందర్భంగా సోమల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మండలం లోని సోమల, సోమల హరిజనవాడ, అదుసుపల్లి, గ్రామల నందు పుంగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా "ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదుసుపల్లిలో భారీ గజమాలతో గ్రామస్తులు చల్లా రామచంద్రారెడ్డి సన్మానించి పూల వర్షం కురిపిస్తూ గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. సోమల పట్టణంలో పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద తెలుగు తమ్ముళ్లు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని చల్లా రామచంద్రారెడ్డి భారీ గజమాలతో సన్మానం చేసి తమ హర్షధ్వనాలతో జేజేలు పలుకుతూ సోమల పట్టణాన్ని పసుపు మాయం చేశారు. సోమల మండలంలో మహిళామూర్తులు అడుగడుగునా మంగళహారతులు పడుతూ తమ నాయకుడికి అభిమానంతో గుమ్మడికా యలతో దృష్టి తీశారు. ఈ కార్యక్రమం జరిగినంత సేపు సోమల మండల తెలుగు మహిళలు చల్లా బాబు అన్న గారి వెంట నడిచారు. ఈ కార్యక్రమంలో సోమల మండల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

5 నుంచి జిల్లాలో ఆపరేషన్ స్వేచ్ఛ

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణ కుమార్

విశాలాంధ్ర –చిత్తూరు : ఈనెల 5 నుండి 11 వరకు జిల్లా ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందనిజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ భవనం నందు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎవరు అయితే వెట్టిచాకిరీ వ్యవస్థ లో ఇరుకుపోయి, ఆ వ్యవస్థ నుండి బయటికి రాలేని బాల బాలికలను స్వేచ్ఛ యుతమైన వాతావరణం లో నికి తీసుకురావడా కోసం ఈ కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాంటి వారిని స్వేచ్ఛాయుతమైన వాతావరణం, జీవన్నాని కల్పిస్తూ వారికి ప్రాథమిక హక్కులను బాల బాలికలకు కల్పించాలన్న సువర్ణమైనటువంటి ఆ యొక్క అవశ్యకతోనే జిల్లాలో ఈ ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమన్ని చేపట్టినట్లు వివరించారు.ముఖ్యంగా పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ,కార్మిక శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఈ ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమాలు నిర్వహించి వెట్టిచా కిరితోమగ్గుతున్నబాలబాలికలను గుర్తించి వారిని వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పిస్తామన్నారు.

వృద్ధులమైన మాపై కక్ష ఎందుకు

విశాలాంధ్ర – రేణిగుంట : రాజకీయం అనేది రాజకేయ ఎత్తులలో, ఎన్నికలలో చూసుకోవాలి గాని, వృద్ధులకు ఇచ్చే పింఛన్ లకు ముడిపెట్టి రాజకీయం చేయడం చాలా దారుణమని అవ్వ, తాతలు అవేదన వ్యక్తం చేసారు. రాజకీయ కక్ష అనేది పాలక పక్షం మరియు విపక్షం చూసుకోవాలి అంతేకాని పేదలమైన మాపై ఎందుకు ఈ రాజకీయ కక్ష, మాకెందుకు ఈ కర్మ అని రేణిగుంట సచివాలయ పరిధిలోని పింఛన్ లబ్దిదారులైన వృద్ధులు వాపోయారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు ఏమైనా చేస్తామని చెప్పి ప్రజల మనసు గెలుచుకోవాలే తప్ప ముసలి వారమైన మా పింఛన్ ను ఇంటివద్దకు వచ్చి ఇవ్వకుండా ఆపడం మీకు న్యాయమా అని అడుగుతున్నారు. అయిదు సంవత్సరాలు ఏ కష్టం తెలియకుండా వాలంటీర్లు వచ్చి ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్ ఇచ్చి వెళ్లేవారు. ఎన్నికల వలన రాలేమని చెప్పారు. రాజకీయ పార్టీలు వెళ్లి వాలంటీర్లు పనికి పోకూడని ఎన్నికల అధికారులకు చెప్పి నిలిపి వేశారని చెప్పారన్నారు. ముసలి వారము మాకు పింఛన్ ఇస్తే మీకు ఎందుకు నాయనా బాధ. నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, ఎక్కువ సేపు కూర్చోలేము, ఎక్కువ దూరం నడవలేని వారము మాపై ఎందుకు మీ ప్రతాపం. ఈ ఆఫీసుల వద్ద వేచి ఉండలేక , సమయానికి అన్నం తినలేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాజకీయం చేస్తే చుట్టూ ఉన్న నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండాలే కానీ ఈ విధంగా చుట్టూ ఉన్న నలుగురు ఇబ్బంది పడేవిధంగా ఉండకూడదు అని రాజకీయ పార్టీలకు హితవు పలికారు.

పింఛన్ పంపిణీలో భోజన ఏర్పాటు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని పల్లమాల పంచాయితీ పరిధిలో ని బుధవారం సచివాలయంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పంచాయతీ పరిధిలో సుమారు ఏడు ఉపగ్రామాలు ఉన్నాయి. ఏడు గ్రామాల పింఛను లబ్ధిదారుల కొరకు మధ్యాహ్నం భోజనం బిర్యానీ అందించారు, పంచాయతీ సర్పంచ్ వెంకట రమణమ్మ భర్త వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జొన్నలు గోపాల రెడ్డి, వృద్ధులు, వికలాంగులు వితంతువులు, ఆకలి తీర్చడానికి, తన వంతు సహాయం అందించారు, పింఛన్ లబ్ధిదారులకు మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. పింఛన్ కోసం వచ్చిన లబ్ధిదారులు ఎండ వేడిమికి సచివాలయం వద్ద ఉండి చల్లబడిన తర్వాత వారి గృహాలకు వెళ్లారు.

పారిశుద్ధ్య కార్మికులకు

పెండింగ్‌లో ఉన్న జీతాలివ్వాలి

- ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి మహేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఇది చాలా దారుణమని ఉన్నారు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ కూడా సక్రమంగా కట్టడం లేదని తెలిపారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 24 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు ప్రతినెల ఒకటో తేదీనే వాళ్లకు ఇచ్చే వేతనం ఇవ్వాలని తెలిపారు వీటన్నిటి సమస్య పైన మెడికల్ ఆఫీసర్ వివరించారు మెడికల్ ఆఫీసర్ స్పందిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె ఇచ్చారు స్పందించిన మెడికల్ ఆఫీసర్ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పుత్తూరు ఏపీమెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి మహేష్ నాయకులు సెలవరజాచారి భాష కార్మికులు ఉమా అంక మ్మ శివమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర –సూళ్లూరు పేట : సూళ్లూరుపేటలోని గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రముఖ మెడికల్ కోడింగ్ సంస్థ ఎపిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (యాన్ ఆప్టమ్ బిజినెస్), చెన్నై వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు బి.ఫార్మసీ విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మొదటగా కంపెనీ గురించి ఎంపికలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఎపిసోర్స్ సంస్థ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ అష్రాఫ్ షేక్ ప్రాంగణ ఎంపికలను పర్యవేక్షించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులకు మొదట ఆన్లైన్ పరీక్షను నిర్వహించారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులకు టెక్నికల్ మరియు హెచ్ ఆర్ రౌండ్స్ లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన 7 మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం జి. బ్రహ్మయ్య మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ అభినందించారు. ఈ ఎంపికలలో సంస్థ ప్రతినిధులు గణేష్ ఆర్, జనని సంజీవి, మైథిలి వి, ప్రాగణ ఎంపికల అధికారి శివ కుమార్, పీకే దేవి బాల మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

మనిషి కోసం మనిషి తయారు చేసుకున్న మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

– ప్రొ. నాగరాజు రామారావు

విశాలాంధ్ర – చంద్రగిరి: మనిషి కోసం మనిషి తయారు చేసుకున్న మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని ప్రొఫెసర్ నాగరాజు రామారావు అన్నారు. సోమవారం మంగళవారంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం (యం.బి.యు)లో "ఆర్టిఫిషియల్ ఇంటెలి. ఇంటెలిజెన్స్, బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్, కంప్యూటింగ్ అండ్ డేటా సిస్టమ్స్(ఎన్ సి ఎబిసిడి) -2024 " అను జాతీయ సదస్సును నిర్వహించారు . ఈ సమావేశానికి బ్యాంకాక్ కు చెందిన తాయి గ్రీన్ పవర్ సొల్యూషన్ సంస్థ ప్రతినిధులు అయిన కందస్వామి మరు-గేసన్, పెనసన దేవిడ్ మరియు ఐఐటీడీఎం కాంచీపురం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంభం– దించిన డా. నూర్ మహమ్మద్ ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. ఈ సదస్సులో 270 మంది అధ్యాపకులు మరియు విద్యార్థులు తమ పరిశోధన వ్యాసాలను సమర్పించి చర్చించారు. ఈ సదస్సుకులో ఉపకులపతి ప్రొ. నాగరాజు రామారావు, రిజిస్ట్రార్ డా. సారథి, డీన్ ఇంజనీరింగ్ ప్రొ. బి.యమ్ సతీశ్ మరియు విభాగా ధిపతి ప్రొవిజయ్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మనిషి కోసం మనిషి, తయారు చేసుకున్న మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ అంటారని, ఒక వస్తువు అయినా సేవ అయినా కృత్రిమ మేధ స్సు జతచేస్తే దాని విలువ పెరుగుతుందన్నారు. అలాగే కృత్రిమ మేధ విద్యను మరింత సమర్థవంతంగా చేయగలదని చెప్పారు తెలిపారు.

అభివృద్ధి జరగాలన్న అవినీతి పోవాలన్న

సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

– ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

విశాలాంధ్ర– కార్వేటినగరం : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బుధవారం ముక్కరవాణి పల్లె, ఆది ఆంధ్ర వాడ, గంగ మాంబాపురం, దాసరి నత్తం, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో డాక్టర్ థామస్, జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ బిజెపి నాయకుడు నడింపల్లి యువరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక, గ్రావెల్, మద్యం, అక్రమ కేసులు అమాయకులపై పెట్టి ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ముక్కర వాణి పల్లె, గంగ మాంబాపురం, దాసరి నెత్తం, ముక్కర వారి పల్లె ఆది ఆంధ్ర వాద, గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా డాక్టర్ తామస్కు కర్పూర హారతులు పూల వర్షం కురిపించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందు తుందని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్ సెక్స్ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా వీధి నెల్లూరు ను అభివృద్ధి చేసి యువ తకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేస్తాని, ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. ముక్కరవాని పల్లెలో నూతనంగా డాం నిర్మాణం చేపడితే 6 గ్రామాల రైతులకు నష్టం వాటిల్లుతుందని ఎట్టి పరిస్థితుల్లో డాం నిర్మాణం చేపట్టేది లేదని దీనికోసం కూటమి నాయకులు సిద్ధంగా ఉన్నారని పేర్కొ న్నారు. జనసేన ఇన్చార్జ్ పొన్న యుగంధర్, బిజెపి నాయకులు నడింపల్లి యువరాజ్, రాజేంద్రన్, రాజశేఖర్, టిడిపి నాయకులు నిధి,మండల కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఎస్ తిరుమలయ్య, జి ప్రసాద్, సురేష్, మహేష్, పొద్దుటూరు రాజా,, బీగాల రమేష్, ధనగిరి, గుండయ్య, తిరుమల నాథ్,, హేమంత్ రెడ్డి, చంగల్ రాయలు, మురళి, జనసేన నాయకులుశోభన్ బాబు, రాఘవ,జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి

విశాలాంధ్ర- చిత్తూరు: పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి బుధవారం వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. గతంలో పూతలపట్టు నియోజకవర్గ నుంచి ఒకసారి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. గత ఎన్నికల్లో కూడా పూతలపట్టు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. అనంతరం కొంతకాలంగా టిడిపిలో నెలకొన్న వర్గ విభేదాలు కారణంగారాజకీయాలకుదూరంగాఉంటున్నారు. ఈక్రమంలో పూతలపట్టు వైసిపి మేమంతా సిద్ధం బస్సుయాత్రలో ఆమె జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకు న్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాళెం పంచాయతీ కార్యదర్శి హరిబాబు కోరారు. దిగువసాంబయ్యపాళెంలో బుధవారం ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రజాస్వామ్యం గెలవాలంటే ప్రతి ఒక్కరూ ఓటు వేసి మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ క్రిష్ణ మూర్తి, ఏఎన్ఎమ్.ఇందిర, ఆశావర్కర్ దుర్గ, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, బాలసుబ్ర మణ్యం, లిఖిత్, సుకన్య, వంట ఏజెన్సీ పద్మ, ఆది లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైయస్ జగన్‌ను కలిసిన హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి : "మేమంతా సిద్ధం" బస్ యాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో యువత అంతా మరో సారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తామని ఆయన ముఖ్యమంత్రికి తెలిపారు. గడిచిన 5 సంవత్సరాలలో వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం యువత ,విద్యార్థులకు చేసిన మేలును ప్రతి గ్రామం తిరిగి వివరిస్తామన్నారు. అనంతరం యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

వెలంపాడులోనే ఫించన్లు పంపిణీ చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక భద్రతా ఫించన్లు వెలంపాడులోనే పంపిణీ చేయాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెలంపాడు గ్రామ పంచాయతీ యార్లపూడి గ్రామ సచివాలయం పరిధిలోకి వస్తుందన్నారు. అయితే వెలంపాడు నుంచి యార్లపూడికి వెళ్లేందుకు 13 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. కాలినడకన అడ్డ దారిలో 4 కిలోమీటర్లు ప్రయాణించాలని... అక్కడికి వెళ్లేందుకు ఎటువంటి ప్రభుత్వ రవాణా సదుపాయాలు లేవన్నారు. ప్రైవేటు వాహనాలు కూడా అంతంత మాత్రమే అన్నారు. ఛార్జీలు ఎక్కువ అవుతాయన్నారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు, వితంతువులు కి ఇచ్చే పెన్షన్లు వారి నెలవారీ అవసరాలకు సరిపోవన్నారు. అలాంటిది ఇపుడు పెన్షన్ కోసం చార్జి పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. యార్లపూడి సచివాలయం వద్ద నిలువ నిడలేదన్నారు. ఒక్కసారిగా 100 మందికి కనీసం తాగునీరు కూడా దొరకదన్నారు. అసలే వేసవి కాలమని... ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. ఈ సమస్యలు దృష్టిలో పెట్టకొని సామాజిక భద్రతా ఫించన్లు వెలంపాడులోనే ఫించన్లు వెలంపాడు గ్రామంలోనే ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కిలారి మోహనకృష్ణ, వెలంపాడు టీడీపీ బూత్ కన్వీనర్ మోటుపల్లి అమర్నాథ్ నాయుడు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు వాసు కిలారి, టీడీపీ యువకులు చెంచయ్య యాదవ్, జనసేన పార్టీ నాయకులు శ్రావణ్ తదితరులు ఉన్నారు.

సీఎం సభకు నగరం వైసిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం నుండి ఎంపీపీ లతా బాలాజీ, కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో సీఎం సభకు వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పూతల పట్టుకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 24 లో జరిగే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమవరం చేశారు. వైసీపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే విజయానికి సోపానమని తెలియజేశారు. స్థానిక సర్పంచ్లు ధనంజయవర్మ, గుణవతి లోకనాథ నాయుడు, ధన శేఖర్ వర్మ,నాయకులు పట్టాభి రెడ్డి,మురళి మోహన్,పురంధర్,చందురాజు, హాలో గురు సర్పంచ్ ఎంపీటీసీలు వెళ్లిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎంఈవో బాలయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖ అధికారి అంబటి బాలయ్య అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధివీధి పురపాలక ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్,మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక విద్యా బోధన కోసం ప్రతి తరగతి గదిలోనూ ఐఎఫ్ పి ప్యానల్స్, ఎనిమిదో తరగతి నుంచి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ విద్యా నైపుణ్యాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పడం ద్వారా వారికి ఉత్తమ బోధన లభ్యమవు తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో భువనేశ్వరి, సీఆర్ ఎంటీ మునిమోహన్, ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యా యులు హేమకుమార్, అరుణ, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 1,2,3వ వార్డుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే మే 13న జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపించాలని కోరారు. ఇక టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, దశరథాచారి, తిరుమలయ్య, సన్నీ, రామకృష్ణ, వెంకయ్యబాబు, దిలీప్, సాయి, గోవింద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన హరికృష్ణ

విశాలాంధ్ర -చిత్తూరు: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి చెందిన టిడిపి నేత మాజీ మంత్రి దివంగత గుమ్మడి కుతూహలమ్మ తనయుడు హరికృష్ణ వైసీపీ పార్టీలో చేరారు.మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2019లో టీడీపీ తరపున గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా హరికృష్ణ పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం నియోజక వర్గంలో నెలకొన్న విభేదాలు కారణంగా తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు . ఈ నేపథ్యంలో బుధవారం ఆయన వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయ ణస్వామి ఇతర నేతలు పాల్గొన్నారు.

అఖిల భారతీయ యాదవ మహాసభ యూత్ జాతీయ ఉపాధ్యక్షుడిగా బాలాజీ యాదవ్

విశాలాంధ్ర - పాలసముద్రం : అఖిల భారతీయ యాదవ మహాసభ యూత్ జాతీయ ఉపాధ్యక్షుడిగా బాలాజీ యాదవును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మహేష్ యాదవ్ నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. మండలంలోని ఆముదాల పంచాయతీ గ్రామానికి చెందిన బాల జీ యాదవ్ మండల యాదవ ప్రజలకు , నిరుపేదలకు చేసిన ఎనలేని ప్రజాసేవ వలను గుర్తించి అఖిల భారతీయ యాదవ మహాసభ సంఘం అధ్యక్షులు అతనికి యూత్ జాతీయ ఉపాధ్యక్షుడి గౌరవ పదవని అందించారన్నారు. ఈ సందర్భంగా బాలాజీ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారతీయ మహాసభ సంఘం అధ్యక్షులు ,సభ్యులకు, మండల యాదవ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. యాదవులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి సమస్యలకు రాజీలేని పోరాటం చేసి తమ వంతు సహాయం న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని యాదవ సంఘం నాయకులు , పలువురు పార్టీ నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానం చేశారు.

పి.ఈ.ఎస్‌లో అధునాతనమైన లాప్రోస్కోపీ లైవ్ వర్క్ షాప్

విశాలాంధ్ర - కుప్పం : మారుమూల ప్రాంతమైన కుప్పం లోని పి.ఈ.ఎస్ ఆసుపత్రినందు అత్యంత అధునాతనమైన లాప్రోస్కోపీ, హెపటెక్టమీ మరియు ఫండోప్లికేషన్ వంటి శస్త్ర చికిత్సలు బెంగళూరు కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శశికిరణ్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ చే లైవ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది .ఈ వర్క్ షాప్ నందు జీర్ణశయాంతర రోబోటిక్ శస్త్ర చికిత్సల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డీన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణా రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమము నందు పి.ఈ.ఎస్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.సుబ్రమణ్య , సర్జరీ విభాగాధిపతి డా. చెన్నన్న చిదంబర రావు, అనస్థీషియా విభాగాధిపతి డా.మోహన్ పాల్గొన్నారు. ఈ లైవ్ వర్క్ షాప్ నిర్వహించిన ప్రముఖ వైద్యులు డా. శశికిరణ్ (గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్) పి. ఈ.ఎస్ యాజమాన్యం, వైద్య విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ భూమిలో మట్టి తోలుతున్న ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర - గంగవరం : మండల కేంద్రం లో ప్రభుత్వభూమిలో మట్టిని నిపుతున్న రెండు ట్రాక్టర్ లను పోలీలు సీజ్ చేశారు. కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించు కోవడానికి ప్రయత్న చేస్తుండగా కొందరు తెలుగు దేశం నాయకులు తహసీల్దార్ కు పిర్యాదు చేయగా రెవిన్యూ సిబ్బంది. మట్టి తొలడం ఆపమని చెప్పినా వారు వినక పోవడంతో రెవిన్యూ వారు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు ట్రాక్టర్ లు సీజ్ చేయడం జరిగింది. పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయానికి కృషిచేస్తాం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయానికి పని చేస్తామని ఏర్పేడు మండలం కందాడు గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్య దర్శి బొడుగు మునిరాజ యాదవ్, చెల్లూరు సర్పంచ్ తేనెబండ్ల జనార్దన్ చెప్పారు. శ్రీకాళ హస్తి మం డలం ఊరందూరులో బుధవారం వీరు వారి అనుచరులు 30కుటుంబాలతో కలసి టీడీపీలో చేరారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానిం చారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ... యాదవులకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అన్నారు. బీసీలకు వైసీపీ ప్రభుత్వం విధి విధానాలు నచ్చక తాము ఏర్పేడు మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జి పేరం దనంజయలు నాయుడు నాయకత్వంలో బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామన్నారు. సుదీర్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించే వరకు తాము రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తామన్నారు. ఇక బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీకి కాలం చెల్లిందని... వారి అరాచక పాలన నచ్చకనే కందాడు గ్రామానికి చెందిన ప్రజలకు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు పొన్నారావు, తెలుగుయువత అధ్యక్షులు పేరం నాగరాజునాయుడు, ఏర్పేడు మండల కార్యదర్శి కేశినేని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజేపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు ఘనంగా సన్మానించారు. తెలుగు దేశం పార్టీ నాయకుడు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు బుధవారం కలిసి శాలువాతో సత్కరించి తమ సంఘీభావాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చాగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షురాలు రామ్ ఉమా సింగ్, జిల్లా కార్యదర్శి అంకమ్మ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువు పూడికతీత పనులను పరిశీలించిన డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం నరసరాజు అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన చెరువు పూడిక తీత పనులను డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు.బుధవారం ఆయన నరసరాజ అగ్రహారం చెరువు వద్దకు వెళ్లి కూలీలు చేపట్టిన పూడిక తీత పనులను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ ఉపాధి హామీ పనుల్లో కూలీలకు అందుతున్న రోజువారి కూలి సొమ్ము పై ఆరా తీశారు.ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం వేసవి తీవ్రతరం కావడంతో కూలి కూడా పెరిగింది అన్నారు.ఏప్రిల్ నెల నుంచి ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు రోజుకు 300 రూపాయలు చెల్లిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.కేవలం చెరువు పూడికతీత పనులే కాక ఈ పథకంలో పండ్లతోటలు, పూలతోటలు,మునగ తదితర తోటలను కూడా రైతులు సాగు చేసుకోవచ్చని అన్నారు.తద్వారా రైతులు ఆదాయం పొందడానికి వీలుంటుంది అన్నారు.కాగా ఉపాధి హామీ పనులు జరిగే చోట నీడ, తాగునీరు, ప్రథమ చికిత్సబాక్స్ వంటి సౌకర్యాలను కల్పించాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు.ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించే బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు.కాగా నరసరాజు అగ్రహారం గ్రామంలో 9 లక్షల రూపాయల వ్యయంతో చెరువు పూడిక తీతపనులు గత మూడు రోజులుగా కొనసాగుతోంది. దాదాపు 70 మంది కూలీలు చెరువుపూడికతీత పనుల్లో పనిచేస్తున్నట్టు సంబంధిత ఉపాధి హామీ ఏపీవో కృష్ణయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఈసీ గుణశేఖర్ ,ఏపీవో కృష్ణయ్య,టెక్నికల్ అసిస్టెంట్ లు సుమలత,మనోహర్,ఫీల్డ్ అసిస్టెంట్లు ధరణి కుమార్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

రాజకీయ పునరావాస కేంద్రంగా టిటిడి

- కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న భూమన కరుణాకర్ రెడ్డి
- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఈవో ధర్మారెడ్డిని తొలగించాలి
- బిజెపి నేతల ఆరోపణ

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ రెడ్డి ఆనతి కాలం లోని టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు భూమన అభినయ రెడ్డిని ఎలాగైనా గెలిపించుకోవాలని తపనతో కమిషన్ల కోసం కక్కుర్తి పడుతు న్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇకపోతే తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాల్సిన కార్య నిర్వహణ అధికారి ఏ వి ధర్మారెడ్డి అందుకు విరుద్ధంగా నడుచుకుంటూ అధికార దుర్విని యోగానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు .తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కొత్తపల్లి అజయ్ కుమార్ వరప్రసాద్ నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే చిన్న స్థాయి కాంట్రాక్ట్ పనులు కైనా చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కి ఐదు నుంచి పది శాతం కమిషన్ సమర్పించుకోవలసి ఉంటుందని ఈ మాట తాను అనడం లేదని టిటిడి కాంట్రాక్ట్ పనులు చేసే కాంట్రాక్టర్లే బహిరంగంగా చెబుతున్నారని పేర్కొన్నారు. తన కుమారున్ని ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఎన్నికల ఖర్చు కోసం తిరుపతిలో భక్తులకు మరో 50 ఏళ్ల పాటు అందుబాటులో ఉండవలసిన గోవింద రాజు స్వామి సత్రాలను 50 కోట్ల కమిషన్ కోసం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూలద్రోహించారని ఆరోపించారు .టిటిడి ఈవో ధర్మారెడ్డి స్వామి భక్తి చాటుకోవాలంటే వెంకటేశ్వర స్వామిని వదిలి జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో ఉద్యోగ చేరాలని హితవుపలికారు. మరో ఆరు వారాలపాటు ధర్మారెడ్డి టీటీడీ ఈవోగా కొనసాగించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు . ధర్మారెడ్డికి కంటే మంచి అధికారి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు .అధికార పార్టీ నాయ కుల కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుని బదిలీ వేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - గూడూరు : ఎన్నికల నియమావళిపై రాజకీయ నాయకులు అవగాహన కలిగి ఉండాలని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి రాజకీయ పార్టీలు చేస్తున్న ఖర్చు ఆయా పార్టీల ఖాతాల్లోకి లెక్కిస్తామన్నారు. నామినేషన్ వేసిన అనంతరం అయ్యే ఖర్చు అభ్యర్థి ఖాతాలోకి తీసుకుంటామన్నారు. తిరుపతి జిల్లా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకుగాను తాము రాజకీయ పార్టీల నాయకులతో వివిధ సమావేశాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఎన్నికల నియమాలనుసరించి రాజకీయ పార్టీలు నాయకులు నడుచుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ లో రాజకీయ పార్టీలు దరఖాస్తులు చేసుకొని అనుమతులు తీసుకొని ఎన్నికల ప్రచారం సభలు ర్యాలీలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. కనీసం రెండు రోజుల ముందు అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం పడిగాపులు

ఏపింఛను ఎప్పుడిస్తారో సార్ అంటూ ఎదురుచూపులు

విశాలాంధ్ర - నాయుడుపేట : ఎంకి పెల్లి సుబ్బి చావుకొచ్చింది అన్న సామెత చందంగా,ఎన్నికల కోడ్ వచ్చి ముసలి ప్రాణాలు తల్లడిల్లిపోయేలా చేసింది. ఎప్రిల్ నెల కాబట్టి పింఛను కాస్త నెమ్మదిగా 3వ తేదీన వస్తుందని, ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎవరికివారే సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తెచ్చుకోవాలని ముందుగానే అవ్వా తాతలకు సమాచారం ఇవ్వడంతో, బుధవారం తెల్లవారుతుండగానే వృద్ధులంతా తమ పరిధిలో ఉన్న సచివాలయాలకు చేరుకున్నారు. సచివాలయ ఉద్యోగులే సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు .ఉదయం నుండే పలువురు వృద్ధులు సచివాల యాల వద్ద పింఛన్ డబ్బుల కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు. ప్రతిప క్షాలపై నెపం నెట్టడానికి ఉద్దేశపూర్వకంగానే పెన్షన్ పంపిణీ ఆలస్యం చేస్తున్నారంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతినెల 1వ తేదీ ఉదయం ఐదు గంటలకే ఇంటి వద్దనే పింఛన్ తీసుకునే వృద్ధులు వికలాంగులు ఏప్రిల్ నెల పింఛన్ తీసుకోవ డానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి ఎండల తీవ్రతతో ఎండలకు పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. గురవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార పక్షం పై ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్షం పై అధికారపక్షం నేతలు పింఛన్ నగదు లబ్ధిదారులకు చేరడంలో తప్పు మీదంటే మీదే అంటూ రచ్చకెక్కుతున్నారు. మధ్యాహ్నం పైన లబ్ధిదారులకు పింఛన్ నగదును సచివాలయ ఉద్యోగస్తులు అందజేశారు.పేద ప్రజల పింఛన్ నగదుపై రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయంపై ప్రజలు మండిపడుతున్నారు.

వైకాపా పుట్టుకే మోసాలు, కుట్రలు, హత్యలు

పింఛన్ విషయంలోనూ రాజకీయమా..?
- టిడిపి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

విశాలాంధ్ర -తిరుపతి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టికే మోసాలు, కుట్టలు, హత్య రాజకీయాలకు పెట్టింది పేరని టిడిపి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆరోపించారు. అవ్వ, తాతలకు ఇవ్వాల్సిన పింఛన్ల విషయంలో కూడా వైకాపా నాయకులు రాజకీయం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమ ర్శించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన తెలుగు యువత నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడుతో కలిసి మాట్లాడారు .వికలాంగులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇంటికే పెన్షన్ ఇవ్వాలనే నిబంధనలను జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కి, వారి జీవితాలతో ఆటలాడుతోందని దుయ్యబట్టారు. అవ్వా తాతల డబ్బు ఇప్పటికీ బ్యాంకులలో ఎందుకు డిపాజిట్ చేయలేదనీ ప్రశ్నించారు.చంద్రబాబును బద్నాం చేసేందుకే వృద్ధులను సచివాలయానికి కుట్రపూరితంగా తీసుకొస్తున్నారనీ వ్యాఖ్యానించారు. వివేకానంద రెడ్డిని చంపింది వైకాపా వాళ్లు కాదా..?, పింక్ డైమండ్ ఏమైందని..? కోడి కత్తి కేసు విషయంలో ఇప్పటీవరకు ఎందుకు పురో గతి సాధించలేదని నిలదీశారు. తాము కాపాడుకోవడం కోసం వైకాపా ప్రధాన నేతలు చంద్రబాబు పై నిందలు మోపడం సరికాదన్నారు.అవ్వా, తాతల డబ్బులను వైకాపా సర్కార్ కాంట్రాక్టులకు దోచి పెట్టిందనీ ఆరోపించారు.చంద్రబాబు సిఎం కాగానే ఇంటికే పెన్షన్లు అందించి, లబ్ధిదారులకు ఏ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామ న్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు 15వ తేదీ జీతాలు ఇస్తూ.., వారిని మనోవేదనకు గురి చేయడం భావ్యమేనా? అని ప్రశ్నించారు. ఖజానాలో డబ్బులు లేకుండా వైకాపా నేతలు పెన్షన్ల డ్రామాకు తెర తీయడం వారి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి గారూ..!

అపాచీ పరిశ్రమ ఏదీ..?

– ఇనగలూరు వద్ద టీడీపీ నేతల నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "ముఖ్యమంత్రి గారూ..! అపాచీ పరిశ్రమ ఏదీ..? భూమిపూజ చేసి ఏడాదన్నర దాటింది. ఇక్కడ వేసిన శిలాఫలకం కూడా లేదు. ఈ శిలాఫలకం కాకులు ఎత్తకెళ్లాయా...? గద్దలు ఎత్తకెళ్లాయా...? 15నెలల్లో మీరు ఇస్తామన్న 10వేల ఉద్యోగాలు ఏవీ..? ఇనగలూరుకు కొత్త ఉషోదయం ఏదీ..?" అంటూ టీడీపీ నేతలు నిలదీశారు. శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద అపాచీ పరిశ్రమ స్థాపన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూమిపూజ చేసిన స్థలం వద్ద బుధవారం టీడీపీ నేతలు నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద అపాచీ పాదరక్షల పరిశ్రమ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2022 జూన్ 23వ తేదీన భూమి పూజ చేశారన్నారు. 15నెలలు అనగా 2023 సెప్టెంబరు నాటికి పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి జగన్ నాడు హామీ ఇచ్చారన్నారు. ఈ పరిశ్రమతో ఇనగలూరుకు కొత్త ఉషోదయం వస్తుందని ఆయన ప్రకటించారన్నారు. అయితే ఈ భూమి పూజ జరిగి సుమారు రెండేళ్లు అవుతున్నప్పటికీ ఇంతవరకు పరిశ్రమ నిర్వాహకులు పనులు ప్రారంభించలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పిన గడువు దాటి ఆరు నెలలు అయి పోయిందన్నారు. అయినా ఈ పరిశ్రమ పనులు ప్రారంభానికే నోచుకోక పోవడం బాధాకర మన్నారు. ఈ పరిశ్రమ పనులు ఎందుకు ఆపేశారో స్పష్టత ఇచ్చే నాథుడే కరువయ్యారన్నారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఇనగలూరు వద్ద అపాచీ పాదరక్షల పరిశ్రమ ఏర్పాటు అనుమానమేనని టీడీపీ నేతలు అభిప్రాయపడ్డారు. ఇనగలూరులో హిల్‌టాప్ ఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ ఇండియా ప్రైవైట్ లిమిటెడ్ (అపాచీ) పరిశ్రమ మొదట విడతగా 298 ఎకరాల విస్తీర్ణంలో రూ.700కోట్లతో ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి భూమి పూజ చేశారన్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 10వేల మందికి ఉపాధి లభిస్తుందని... దీని ద్వారా ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ముఖ్యమంత్రి జగన్ నాడు స్వయంగా చెప్పారన్నారు. ఇనగలూరు వద్ద పాదరక్షల పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన అపాచీ ప్రతినిధులకు కృతజ్ఞతలు కూడా చెప్పారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో ఒక మంచి కార్యక్ర మానికి శ్రీకారం చుడుతున్నామని నాడు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఈ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10 వేల మందికి నేరుగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని... ఇందులో 80 శాతం మంది మహిళలే ఉద్యోగులుగా ఉంటారని కూడా ఆయన నాడు చెప్పారన్నారు. అయితే నేటి వరకు ఈ పరిశ్రమ పనులు ప్రారంభించక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి భూమి పూజ చేసిన పరిశ్రమకు సుమారు రెండేళ్లు అవుతున్నా పనులు ప్రారంభించక పోవడం అనుమానాలకు తావి స్తోంది. తిరుపతి జిల్లా మంత్రులు కానీ... స్థానిక శాసనసభ్యులు కానీ ఈ పరిశ్రమ గురించి చొరవ చూపక పోవడం బాధాక రమ న్నారు. అపాచీ పరిశ్రమ ఏర్పాటుకు సేకరించిన భూమికి సంబంధించి ఇంకా కొంతమంది రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పరిశ్రమ కోసం మొత్తం 316 ఎకరాల భూమి సేకరించారని... ఎకరా ధర రూ.17.50లక్షలు నిర్ణయించారన్నారు. ఇందులో ఇంకా కొంతమంది రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. అపాచీ పరిశ్రమ భూ సేకరణలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ పరిశ్రమ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ నేతలు చెలికం పాపిరెడ్డి, తాటిపర్తి ఈశ్వరరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, కామేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్మోహన్ రెడ్డిదే అంతిమ విజయం

తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయకేతనం ఎగుర వేస్తుందన్న బలమైన నమ్మకం ఉందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీఎం జగన్ "మేమంతా సిద్ధం" యాత్ర దామల చెరువు వద్ద చంద్రగిరి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో భారీ స్థాయిలో స్వాగతం పలికారు. ఇటీవల మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఉమ్మడి చిత్తూరు జిల్లాను అడ్డాగా చేసుకుని అక్రమాలకు పాల్పడు తున్నారని, చంద్రగిరిలో ఓటమి తప్పదన్న ఆరోపణల నేపథ్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నిజంగా అంత నమ్మకం ఉంటే చంద్రబాబు నాయుడుఎందుకు చంద్రగిరి నుంచి నిలబడలేదని ప్రశ్నిం చారు. చంద్రగిరి నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా ఉండేదని, నేడు వైఎస్ఆర్సీపీ విజయ పరంపర కొనసాగుతుందన్నారు. ఇక్కడ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పట్ల అపారమైన అభిమానం కలిగిన ప్రజలు ఉన్నారని తెలిపారు. చంద్రగిరిలో తప్పక వైఎస్ఆర్సీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ "మేమంతా సిద్ధం" బస్సు యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని ఇది చూస్తుంటే ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతాయో స్పష్టమవుతుందన్నారు రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ దాదాపు గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాలలో విజ యం సాధిస్తామని.. తొలి విజయం చంద్రగిరి నుంచి ప్రారంభం అవుతుందని తెలియ జేశారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మరో 30 సంవత్సరాల కాలం కొనసాగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పాలన చేపడుతున్న సీఎం జగన్ కు ప్రజలు పట్టం కడతారని వెల్లడించారు. ప్రజాక్షేత్రంలో సీఎం జగన్ తిరుగులేని నాయకుడని ఆయన ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

కోలాహలంగా ముగిసిన కొల్లాగుంట జాతర

విశాలాంధ్ర – కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మ జాతర బుధవారం కోలాహలంగా ముగిసింది. ఈ సందర్భంగా మహిళలు ఆనావాయితీ. ప్రకారం చిత్తూరు – పుత్తూరు జాతీయ రహదారి పై వెలసి ఉన్న పడివేటమ్మ ఆలయం. వద్ద పొంగళ్లు వండి పిండిదీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మంగళవారం రాత్రి కనక మేడాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మను పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి గ్రామ వీధుల్లో మేళ దేశాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో భాగంగా మహిళలు వెయ్యికళ్లదుత్తలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. యువత వివిధ రకాల వేషకాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహ కులు. గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

సిద్ధం ప్రచార సభ కారణంగా

వాహనాలు దారి మళ్లింపు

విశాలాంధ్ర – నాయుడు పేట : నాయుడుపేట పట్టణ పరిధిలో నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన సిద్ధం ప్రచార సభ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సభను 16వ నెంబరు జాతీయ రహదారి పక్కన నర్సారెడ్డి కండ్రిగ క్రాస్ రోడ్, అన్నమేడు క్రాస్ రోడ్డు మధ్యలో రహదారి పక్కన నిర్వహిస్తున్నారని నాయుడుపేట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల 30 నిమిషాల వరకు ఈ సభను నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నెల్లూరు నుంచి తిరుపతి వైపు వెళ్ళు వాహనదారులు, తమ వాహనాలను గూడూరు, బాలాయపల్లి, వెంక టగిరి,ఏర్పేడు మీదగా తిరుపతికి తరలించాలని తెలిపారు. శ్రీకాళహస్తి వెళ్ళవలసిన వాహనదారులు గూడూరు,వెంకటగిరి మీదుగా కాళహస్తి వెళ్ళవలెనని తెలిపారు. నెల్లూరు నుంచి చెన్నైకి వెళ్లే వాహనదారులు గూడూరు, పండ్లూరు జంక్షన్ వద్ద గల కిన్నెర 45 హోటల్ నుంచి కుడి వైపుకు తిరిగి నాయుడుపేట పట్టణపరిధిలో తుమ్మూరు,ఆర్టీసీ బస్టాండ్ నుండి మల్లం జంక్షన్ మీదుగా చెన్నైకి వెళ్లవలసిందిగా తెలియజేశారు. పెళ్లకూరు నుంచి నాయుడుపేట వైపునకు జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర ఉన్నందువలన, నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తి వెళ్ళవలసిన వాహన దారులు నాయుడుపేట వెంకటగిరి మీదుగా శ్రీకాళహస్తి చేరుకోవాల్సిందిగా శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

వీల్ చైర్ ఉచితముగా వితరణ

విశాలాంధ్ర – తిరుపతి : బుధవారం రోజున తిరుపతి లయన్స్ క్లబ్బు ప్రెసిడెంట్ బి.మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తిరుచానూరు దగ్గర గల నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ నందు క్లబ్బు తరపున సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవకు మించిన సంతృప్తి ఎందులోను లేదన్నారు. మా క్లబ్ సభ్యులు లయన్ ఎం .ఆర్ చంద్రన్ తన సతీమణి లేట్ నాగమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా తన జ్ఞాపకార్థంగా ఈరోజు ఈ హాస్పిటల్ కి వీల్ చైర్ ఉచితముగా వితరణ చేయడం జరిగినది అన్నారు.అదేవిధంగా పళ్ళు ,బిస్కెట్లు కూడా అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మా ర్ చంద్రగారు మాట్లాడుతూ తాను 42 సంవత్సరములుగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నాను అన్నారు. తన సతీమణి జ్ఞాపకార్థంగా ఈరోజు వీల్ చైర్ ఉచితంగా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ చైర్మన్ మరియు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు శ్రీధర్ ఆచార్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఈ హాస్పిటల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తాను కూడా లయన్స్ క్లబ్ సభ్యుడిగా ఉన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.మునికృష్ణ నాయుడు ,సెక్రటరీ ముబారక్ భాషా, ట్రెజరర్ వినోద్ వెంకటాచలం, సభ్యులు ఎంఆర్ చంద్ర,శ్రీధర్ ఆచార్య,మేరీ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలలో పెన్షన్లు పంపిణీ..

విశాలాంధ్ర – సోమల : రాష్ట్రంలో పెన్షన్లు ను ప్రభుత్వం వాలంటీర్ ల ద్వారా ఇది వరకు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సంఘం కోడ్ ను ప్రకటించిన అనంతరం ప్రతి పక్షాలు ఫిర్యాదులు ను దృష్టిలో ఉంచుకుని అలాగే కోర్టు ఆదేశాల మేరకు పెన్షన్లు వాలంటీర్ ల ద్వారా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయారదని ఆదేశాలు .ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వలన వారు ఓటర్లు ను ప్రభావితం చేస్తారని వారిని రద్దు చేశారు.అలాగే ప్రస్తుతం పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు ఈ క్రమంలో ప్రభుత్వం పెన్షన్ల డబ్బులను మూడో తారీకు బ్యాంకులో జమ చేశారు ఆ డబ్బులు సచి వాలయ కార్యదర్శులు బ్యాంక్ కు వెళ్లి తీసుకొని పె న్షన్ దారులకు సచివాల యంలోనే పంపిణీ చేస్తారని తెలిపారు.పెన్షన్ దారులు బుధవారం సచివాలయాలకు పెన్షన్లు కోసం బారులు తీరారు .వారి యొక్క ఆధార్ కార్డు గుర్తింపుగా తీసుకొని అధికారులు పెన్షన్లను మంజూరు చేయడం ప్రారంభించారు.మాములుగా 1 వతేదీన అందుతున్న పెన్షన్లు 3 వతేదీన ఇస్తున్న తరుణంలో పెన్షన్లు దారులు కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వైకాపాకు ఓడిపోతామనే భయం పట్టుకుంది

పేదల పింఛన్ల విషయంలోనూ నీచ రాజకీయలు -మాజీ మంత్రి అమర్

విశాలాంధ్ర – పలమనేరు : వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోతామని భయం వైకాపాకు పట్టుకుందని అందుకే పేదల పెన్షన్ల విషయంలోనూ నీచ రాజకీయాలకు ఒడిగడుతోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు,వికలాంగులు, వితంతువులు, పేదలకు అందించే పెన్షన్ల విషయంలోను రాజకీయాలు చేస్తూ వైకాపా నాయకులు ప్రతిపక్షంపై నెపం నెట్టడం నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. సాక్షాత్తు కలెక్టర్లు తమ కాన్ఫరెన్స్ లోనే మూడో తేదీ రెండు గంటల దాకా అకౌంట్లో డబ్బులు రావని చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు బుధవారం ఉదయం నుంచి వదులు వికలాంగులను సచివాలయం వద్దకు తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. ఇలా వృద్ధులను వికలాంగులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలా అని ఆయన ప్రశ్నించారు. వారి సొంత సాక్షి పేపర్ లోనే మూడవ తేదీ పింఛన్ల పంపిణీ అని ప్రచురించి ఇప్పుడు ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. ఓవైపు జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నాడని వాళ్ల చిన్నాయన విషయమే చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా లేడన్నారు. అదే ధోరణితో ఆయనను స్థానిక నేతలు ఆదర్శంగా తీసుకుని గ్రామాలలో నీచ రాజకీయాలు చేస్తున్నారంటే తాము వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోతామని భయం పట్టుకొనే ఇలాంటివి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎలక్షన్ కమిషన్ సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టదలచిన పింఛన్ల పంపిణీ కొరకు ముందుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు చెల్లించాలన్నారు. కాంట్రాక్టర్లకు పేమెంట్లు చెల్లించడంలో ఉన్న శ్రద్ధ వృద్ధులు,వికలాంగులకు ఇవ్వడంలో లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే డబ్బులను అకౌంట్లో వేసి పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు %=దీజ% కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, కుమార్, కృషమూర్తి గౌడ్, వీరప్ప, సుధాకర్, వెంకటమునిరెడ్డి, మరియు జనసేన నాయకులు దిలీప్, పూల చైతన్య, నాగరాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బీవీ పాలెంలో బంగారం చోరీ

విశాలాంధ్ర – తడ : తడ మండల పరిధిలోని బీవీ పాలెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఓ ఇంటి తాళాలు పగలగొట్టి ఎనిమిది సవర్ల బంగారం 9వేల రూపాయల నగదు చోరీ అయిన సంఘటన చోటు చేసుకుంది తడ పోలీసుల సమాచారం మేరకు బీవీ పాలెం గ్రామంలో నివసిస్తున్న లక్ష్మీ ప్రియ మనీ దంపతులు కుటుంబ సమేతంగా సూళ్లూరుపేట లో వారి బంధువుల ఇంటికి సోమవారం వెళ్లగా మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఇద్దరు యువకులు మోటార్ సైకిల్ పై వచ్చి మణి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని బీరువాల లో వున్న ఎనిమిది సవర్ల బంగారము తొమ్మిది వేల రూపాయల నగదును దోచుకెళ్లారని బుధవారం ఉదయం ఇంటికి చేరుకున్న లక్ష్మీ ప్రియ, మణి ఇంటి తాళాలు పగల గొట్టి వుండటాన్ని గుర్తించి ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువాలో వున్న బంగారము నగదు చోరికి గురైనట్లు గుర్తించి తడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి నరసింహ రావు తెలిపారు.

దళిత నేత రొడ్డ సురేష్‌కు నివాళి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వేడాం దళితవాడలో ఇటీవల మృతి చెందిన దళిత నేత రొడ్డ సురేష్ కు బుధవారం దళిత సంఘం నేతలు నివాళులు అర్పించారు. రొడ్డా సురేష్ చిత్రపటానికి పూల మాల వేసి... ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం దళిత సంఘ నాయకులు పరమాల చంద్ర శేఖర్, జనమాల గురవయ్య , వైఎస్ మణి, మించల శివకుమార్, గుండాల బాబు, రొడ్డ బలరాం, నక్క ధనంజయలు, మురళి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ వారి దాతృత్వం

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలంలోని పానాటూరు పంచాయతి మూల చేను ఎస్టీ కాలనీలో ఈ ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం లో రెండు ఎస్టీ కుటుంబాలు రఘు, రమ్య తమ పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధం అయింది, సంఘటన తెలుసుకున్న రెడ్ క్రాస్ సొసైటీ, బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిచెన్ కిట్లు,బెడ్ షీట్లు, తార్పలిన్ మస్కు బుదవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సహదేవ నాయుడు, మండల కార్యదర్శి నంబిక్ రాజ్, వీఆర్వో రఘునాథ్, రెడ్ క్రాస్ సిబ్బంది గోపి, చిరంజీవి లు పాల్గొన్నారు.

పెన్షన్ల పై రాజకీయాలు తగదు:టిడిపి

విశాలాంధ్ర – చిత్తూరు: ఎలక్షన్ కమిషనర్ వాలంటరీలను తొలగిస్తే చంద్రబాబు పై అభాండాలు వేయడం రాజకీయం కాదా...అని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రంగనాథ్ ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా నియమించుకున్న వాలంటరీలు వాలంటరీలు కాదు ఆ పార్టీ కార్యకర్తలు అన్నారు. కేవలం పెన్షన్లు పంచి అనంతరం మీటింగు లకు జనాలు తరలించేందుకు తప్ప వారు దేని పనికొస్తున్నారన్నారు. గతం తెలుగుదేశం పార్టీ రూ 200 పెన్షన్ ను పోస్టాఫీసు ద్వారా ఇస్తుంటే 2000 చేసి అప్పట్లోనే 5 రోజుల్లో ఇంటింటికీ ఇచ్చేవాళ్లని అన్నారు. అనవసరంగా చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు, తెలుగు దేశం పార్టీ పై అభాండాలు వేయడం సరికాదన్నారు.హామీలు పూర్తి చేశామంటున్నారు కదా. మధ్య నిషేధం చేశావా... కర్నాటక మధ్యం గ్రామాల్లో పెంచుతున్నారు. రాష్ట్రంలో నాణ్యత లేని మందు అమ్ముతుంటే కర్నాటక మధ్యం మీ కార్యకర్తలు గ్రామాల్లో అమ్ముకుంటున్నారు. 45 ఏళ్లకే పెన్షన్లు అన్నావ్ ఇస్తున్నారా... మండలంలో ఒక రైతుకన్నా జలశ్రీ పథకం కింద ద్వారా బోర్లు వేశారా...అమలు చేసింది చేసింది 95 శాతం హామీలు కాదు 5 శాతం మాత్రమే. అన్నారు.కార్యక్రమంలో రాంబాబు, ధీరజ్,నారాయణ స్వామి, ఐటిడిపి ఉదయ్, ఇక్బాల్, ఆనంద్, వెంకటేష్, కేశవ, ఖాదర్, రవి తదితరులు పాల్గొన్నారు.

గంగమిట్ట మీద కొలువుతీరిన పోలేరమ్మ

విశాలాంధ్ర–చిల్లకూరు: ముత్యాలమ్మ జాతర రెండవరోజు పోలేరమ్మ అమ్మవారు గంగమిట్ట మీద కొలువు తీరి అసంఖ్యాక భక్తులకుదర్శనమిచ్చారు. భక్తులుపోటెత్తారు. మొక్కుబడులు తీర్చుకొని కానుకలను సమర్పించారు.

టీడీపీతోనే దళితులకు ఉజ్వల భవిష్యత్తు : బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర–తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీతోనే దళితులకు ఉజ్వల భవిష్యత్తు వస్తుందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం చిన్నసింగమాల వద్ద బుధవారం దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొజ్జల రిషితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ... టీడీపీ హయాంలో దళితుల కోసం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దళితుల పిల్లల చదువు కోసం ప్రత్యేక పథకాలు ఉండేవన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులను దగా చేశారని బొజ్జల రిషితారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో దళితుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు మొత్తం జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని రిషితారెడ్డి చెప్పారు. అందుకే మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దళితులు అందరూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పక్షాన నిలబడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గాలి చలపతినాయుడు, గాలి మురళినాయుడు, దళిత నేత సునీల్, రావిళ్ల మునిరాజానాయుడు, జడ్పీటీసీలు కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తిరుమలయ్య, మునిరత్నం, దళిత నేత వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మండలంలో మొదలైన పెన్షన్ల పంపిణీ

మొదటి రోజు రూ, 1 కోటి 24 లక్షల 54 వేలు అందజేత

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీల ద్వారా ఇది వరకే ప్రతి నెలా ఒకటో తేదీనే అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు ఎన్నికల వేళ వాలంటరీల ను ప్రతి పక్ష పార్టీలు కోర్టు ద్వారా విధుల నుండి తప్పించడంతో ఈ నెల మూడవ తేదిన సంబంధిత సచివాలయాల్లో కార్యదర్శులు, సిబ్బంది ద్వారా అందించనున్నట్లు జిల్లా పాలనాధికారులు ప్రకటించడంతో ఆ మేరకు పెన్షన్లు పొందే లబ్ధిదారులు సచివాలయాలు, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాపుకాయడం కనిపించింది. మండలంలో మొత్తం 11461 మంది లబ్ధిదారులు ఉండగ మొత్తం 3 కోట్ల 42 లక్షల 8 వేల 500 పంపిణీ చేయాల్సి ఉండగా బుధవారం మండలంలోని పద్దెనిమిది పంచాయతీలకు గాను కేవలం గోను మార్కుల పల్లి పంచాయతీ కి మాత్రమే మొదట బ్యాంకు నుండి డబ్బులు అందడంతో మధ్యహ్నం రెండు గంటల నుండి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మండలంలోని పద్దెనిమిది పంచాయతీ లలోనూ సచివాలయాల వద్ద పెన్షన్లు అందించేందుకు సిబ్బంది సిద్ధమయ్యారు. మొదటి రోజు కాస్త ఆలస్యంగా ప్రారంభమైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో గోవర్ధన్, ఇవో పిఆర్డి నరేష్ లు మాట్లాడుతూ 5 వ తేదీ వరకు సచివాలయాల వద్దే పెన్షన్లు అందజేస్తామని అనంతరం వికలాంగులు, రాలేదని వారికి 6 వ తేదీ పైన ఇళ్ల వద్దే వెళ్లి పెన్షన్లు అందించనున్నట్లు తెలిపారు.

సామాజిక పెన్షన్లు పంపిణీలో జాప్యం తగదు

పెన్షన్లు పంపిణీ చేయాలి టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ప్రతి నెల ఒకటో తేదీ అందిస్తున్న సామాజిక పెన్షన్ లో జాప్యం తగదని మార్చి నెల పెరిగిన ఉష్ణోగ్రతలు నేపథ్యంలో వృద్ధులు వికలాంగులకు సామాజిక పెన్షన్లు వారి వారి ఇంటి వద్ద సచివాలయ సిబ్బందిచే తక్షణం పంపిణీ చేయాలని టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక పెన్షన్లు పంపిణీ కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ సాగుగా చూపి సచివాలయ కేంద్రాల వద్ద పెన్షన్లు తీసుకోవాలని చెప్పడం అత్యంత బాధాకరమని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వాలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడం లేదని ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులచే ఇంటి వద్దే సామాజిక పెన్షన్లు అందిస్తున్నారని అన్నారు.

బంగారు చీరలో ముత్యాలమ్మ

విశాలాంధ్ర–చిల్లకూరు: జాతర రెండవరోజు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు , భక్త జనసందోహానికి బంగారుచీరలో దర్శనమిచ్చారు.

ఘనంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర–చిల్లకూరు: యార శ్రీ గురునాధ స్వామి మరియు శ్రీ అంకమ్మ దేవతల గ్రామోత్సవం ఘనంగా, వైభవంగాజరిగింది. గొల్లల వేడుకలను భక్తి , శ్రద్ధలతో నిర్వహించారు.

శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ

వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి

అంకురార్పణ

విశాలాంధ్ర – చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 4న జరుగనున్న పుష్ప యాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం చేపట్టారు. ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయలు, వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ బస్సు యాత్రకు... నీరాజనం..!

పాకాల మండలంలో జగన్ రోడ్ షోకు అపూర్వ ఆదరణ - మంగళ వాయిద్యాలు, డ్రమ్ములు , కోలాటాలతో ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం

గుమ్మడికాయలతో జగన్ కు దిష్టి తీసిన మహిళలు - 45 భారీ క్రేన్ లతో గజమాలలు - 5 కి.మీ మేరకు స్వాగత తోరణాలు ఏర్పాటు

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు జనం నీరాజనాలు పలికారు బుధ వారం పాకాల మండలం లోని దామలచెరువుకు చేరుకున్న ముఖ్యమంత్రి జగన్" మేమంతా సిద్ధం " బస్సు యాత్రకు విశేష ఆధరణ లభించింది.. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపుతో తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్ కు సాదర స్వాగతం పలికారు. పాకాల మండలం పదిపుట్ల బైలు వద్ద మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలతో పాటు ఐదు కిలోమీటర్ల మేర పచ్చటి అరటి చెట్లు, మామిడి తోరణాలతో బాణసంచా పేలుళ్లతో అబ్బురపరిచేలా స్వాగత ఏర్పాట్లు చేశారు. సీఎం జగన్ పదిపుట్ల బైలు హైస్కూల్ వద్దకు చేరుకోగానే మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీయగా సీఎం జగన్ ప్రజలకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ ముందుకు సాగారు." మేమంతా సిద్ధం" బస్సులో ఎక్కిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను సీఎం జగన్ అభినందిస్తూ ఆత్మీయంగా పలకరించారు.. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తన పక్కన కూర్చోబెట్టుకున్న జగన్ ప్రజలు అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.గుండ్లగుట్టపల్లి వద్ద సేల్ఫీ కోసం ఓ మహిళ జగనన్నను అభ్యర్థించగా బస్సు దిగివచ్చి సేల్ఫీ ఫోటో దిగారు. అనంతరం దామలచెరువు కూడలికి అశేషంగా తరలివచ్చిన ప్రజానీకాన్ని చూసిన సీఎం జగన్ బస్సు పైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. సీఎం జగన్ తో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎంపీ రెడ్డప్ప కూడా ప్రజలకు నమస్కారం చేస్తూ తమను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. దామల చెరువు కూడలిలో దాదాపు 45 క్రేన్ లను ఏర్పాటు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగులతో కూడిన భారీ గజమాలలను వేసి అపూర్వ స్వాగతం పలికారు. చంద్రగిరికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరువాత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గొప్ప నాయకుడు అవుతాడని, అత్యధిక మెజారిటీతో ఆయనను ఆశీర్వదించాలని సీఎం జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ, నామినేషన్ల స్వీకరణకు

పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

- తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి, అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణకు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం అధికారులతో కలిసి మహిళా విశ్వ విద్యాలయం, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంను తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అందరు అధికారులు బాధ్యతాయు తంగా పని చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే సామాగ్రి పంపిణీ, స్వీకర ణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. సామాగ్రి పంపిణీకి, స్వీకరణకు ప్రత్యే కంగా ఏర్పాట్లు చేయాలన్నారు. బస్సులు వచ్చి వెళ్లేలా, ఎన్నికల సిబ్బంది ఉండేందుకు కూడా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఇందుకోసం కూడా జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్ని ఏర్పాట్లు కూడా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేయాల న్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, డి.టి.లు జీవన్, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 5 నుండి 13వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, కర్పూరం, కిచిలీ గడ్డ , కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.ఆలయానికి పరదాలు విరాళం శ్రీ కోదండరామాలయానికి బుధవారం హైదరాబాదుకు చెందిన శ్రీమతి ప్రసన్నరెడ్డి అనే భక్తురాలు, తిరుపతికి చెందిన శ్రీ మణి అనే భక్తుడు పరదాలు, కురాళాలు, కర్టన్లను విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ప్రధాన అర్చకులు ఎపి.ఆనందకుమార్ దీక్షితు లు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఏప్రిల్ 4న అంకురార్పణ : శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలకు ఏప్రిల్ 4వ తేదీ రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు ఘనంగా అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, మేదిని పూజ, మృత్సంగ్రహణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నేడు తొలి ర్యాండమైజేషన్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి విధుల కేటాయింపు సంబంధించి గురువారం తొలి ర్యాండ మైజేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మంది రంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు తొలి ర్యాండమైజేషన్ లో పిఓ, ఏపీఓ, ఓపిఓ లకు విధుల కేటాయింపులో భాగంగా సంబంధిత నియోజకవర్గం, మండలాలను కేటాయించడం జరుగుతుందన్నారు. పిఓ లుగా ఉపాధ్యాయులు, ఈఈ లు, డిఇ లు నియామకం కాబడ్డారని, ఏపీఓ లు, ఓపిఓ లుగా ఇతర సిబ్బందిని నియామకం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, హెూం ఓటింగ్ నిర్వహణపై కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ప్రోత్సహిస్తున్నారని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నగరి నియోజకవర్గం విజయపురం మండలం పాత ఆర్కాట్ కు చెందిన రాజేశ్వరి, సురేష్, మరియు మహారాజపురం ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్న దేవరాజులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లం ఘించారని వీరిపై చర్యలు తీసుకోవాలని, సామాజిక పింఛన్ల పంపిణీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా ...ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తామని సామాజిక పెన్షన్లు పంపిణీకి పగడ్బందీగా అన్ని చర్య లు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జే సి . శ్రీనివాసులు, డిఆర్ఓ బి. పుల్లయ్య, ఇండియన్ సెషన్ కాంగ్రెస్ ప్రతి నిధి పి. భాస్కర్, పరదేశి లు, టి డి పి ప్రతినిధులు సురేంద్ర కుమార్, కొండయ్యలు, వై. యస్. ఆర్ సి పి ప్రతినిధి సూర్య ప్రతాప్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.వి.వైద్య కళాశాల

తల్లిపాల దాతలకు వందనం

- తిరుపతి రోటరీ క్లబ్ వారి సహాయార్థంతో ప్రసూతి వైద్యశాలలో తల్లిపాలు నిల్వ ఉంచే నిధి, ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రసూతి వైద్యశాల రెండవ అంతస్తు నందు తిరుపతి రోటరీ క్లబ్ సభ్యులు మరియు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్, డాక్టర్ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి, అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, మరియు ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్, డాక్టర్ పార్థసారధి రెడ్డి, చేతులు మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది.ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ (తల్లిపాల నిధి) అంటే ఏమిటి? ఒక మహిళ తమ బిడ్డకు ఇవ్వగా మిగిలిన పాలను, స్వచ్ఛందంగా దానం ఇవ్వడానికి ముందుకు వచ్చే ఆరోగ్యకరమైన తల్లులు దగ్గర నుంచి పాలను సేకరించి, సమగ్రంగా అన్ని పరీక్షలు నిర్వహించి, భద్రపరిచి, అవసరమైన చిన్నారులకు అందిస్తారు. దీనినే తల్లిపాల నిధి అంటారు.ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, మాట్లాడుతూ తల్లిపాలకు కుల, మత, వర్ణ, వర్గ పేద ధనిక భేదాలు లేవు.ఆరోగ్యకరమైన ఏ తల్లి ఇచ్చిన పాలనైనా ఏ బిడ్డకైనా పట్టవచ్చు అనే నినాదంతో ఈరోజు రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ ఆసు పత్రి నందు తిరుపతి రోటరీ క్లబ్ వారి సహాయార్థంతో ఈరోజు ప్రారంభించబడినది. కావున చిన్నపిల్లల తల్లులు, ఈ గొప్ప అవకా శాన్ని ఉచితముగా అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ దాతల నుండి పాలు రెండు విధాలుగా సేకరిస్తారు ,1). దాత ఇంటి నుండి,2). మిల్క్ బ్యాంక్ యూనిట్ స్థాపించబడిన వైద్యశాల నుండి, ప్రస్తుతము తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 5, 6,లలో ఈ భాగం ఏర్పాటు చేయడమైనది. బ్రెస్ట్ పంపు ద్వారా 30 నుంచి 40 మిల్లీ లీటర్ల వరకు దాతలు పాలు ఇవ్వవచ్చు. దాతలు తమ సమ్మతిని తెలియజేసే దరఖాస్తును ఆధార్ కార్డు ఆధారిత చిరునామా ఇవ్వవలసి ఉంటుంది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియపరిచారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితు లుగా వచ్చిన డాక్టర్ సంతోష్ కుమార్, సుశానా హెల్త్ ఫౌండేషన్, మరియు నేషనల్ మెడికల్ కమిషన్ మెంబర్ మాట్లాడుతూ ఒక తల్లిగా మీ పాలు ఇంకో బిడ్డకు ప్రాణం పోస్తుంటే ఆ సంతోషం వెలక ట్టలేనిది. మిగులు పాలు ఉన్న తల్లులు ఆలోచించాల్సిన విషయం. తల్లిపాలు అందుబాటులో లేని పిల్లలను కాపాడుకుందాం తల్లిపాలు దానం చేద్దాం. అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవా ల్సిన ఎంతైనా అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ తిరుపతి రోటరీ క్లబ్ కు కృతజ్ఞతలు, పాలను దానం వేసేటందువలన దాతలకు కలిగే లాభాలు ఎన్నెన్నో, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకా శాలు బాగా తగ్గు తాయి, ప్రొలాక్టిన్ హార్మోన్ ఉత్పత్తి య్యే కుటుంబ నియంత్రణకు సహకరిస్తుంది.పాలను బిడ్డలకు ఎక్కువ కాలం ఇవ్వడం వలన నెలసరి రాకుండా వాయిదా పడి రక్తస్రావయం నష్టం నివారింపబ డుతుంది.తమ పాలను దానం చేసి పొత్తిళ్లలోని పిల్లలను కాపాడటం తమకు ఆనందాన్నిస్తుందని తల్లులు అంటున్నారు.ఈ పవిత్ర కార్యం తమ బిడ్డకు ఆశీర్వాదంగా ఉంటుందని భావిస్తున్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ ప్రిడియా టిషన్ తిరుపతి, సరితా చౌదరి కలకత్తా, డాక్టర్ శ్రీనాథ్ మణికంఠ సీనియర్ కన్సల్టెంట్ నియో నేటాలజీ బెంగళూరు, ప్రసూతి వైద్య విభాగాధిపతి డాక్టర్ ప్రమీల, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనో హర్, చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఏఎస్ కిరీటి, తిరుపతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పని రాజ్ కుమార్, సెక్రటరీ రోటరీ క్లబ్ రవికుమార్, చైర్మన్ దామోదరం, కో చైర్మన్ హేమచంద్ర, తిరుపతి రోటరీ క్లబ్ డైరెక్టర్ కమ్యూనిటీ సర్వీసెస్ పురుషోత్తం రెడ్డి, రోటరీ క్లబ్ సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు .